ఈ ప్రపంచము మంచి చెడ్డల మిశ్రమము. మంచి చెడ్డల సమ్మిళితము. ఇందులో కేవలము మంచి అనిగాని చెడ్డ అనిగాని వుండుటకు వీలుకాదు. ఒక వ్యక్తికి మంచి అని తోచినది మరొక వ్యక్తికి చెడ్డదిగా తోచవచ్చు. ఒకరికి మంచి అని తెలిసినది యింకొకరికి చెడ్డ అని తెలియవచ్చు. ఈ మంచి చెడ్డలు మనిషి యొక్క భావములే గాని ప్రకృతి చర్యలు కాదు. దీనికి సరియైన ఆదర్శము మీకందరికి తెలిసియే వుండవచ్చును. ద్రోణాచార్యుడు ఒక సమయమందు ధర్మజుని, దుర్యోధనుని పిలచి 'బిడ్డలారా! మీరు రాజ్యమంతయు సంచారము సల్పి ఈ రాజ్య పరిపాలనా విధానములో మంచి చెడ్డలను గుర్తించాలని ఆజ్ఞాపించాడు. ధర్మజుడు, దుర్యోధనుడు సంచారము సల్పి తిరిగి వచ్చారు హస్తినా పురము. వారిని ఒంటరి ఒంటరిగా పిలచి 'నాయనా! రాజ్య పరిపాలన ఏ విధముగా నున్నదని ప్రశ్నించాడు ధర్మజుని. ధర్మజుడు చిరునవ్వుతో 'గురూజీ! రాజ్యమంతయు ఎక్కడ చూచినా మంచియే నాకు కనుపించింది. ఏ మాత్రము ద్వేషము నాకు కనుపించలేదు. ఏ చెడ్డ రాజ్యములో లేదు' అన్నాడు. సరే వెళ్లమన్నాడు. తరువాత దుర్యోధనుని పిల్చాడు. 'దుర్యోధనా! రాజ్యమంతా తిరిగినావా? రాజ్యము ఏ విధముగా వుంటున్నది' అని ప్రశ్నించాడు. దుర్యోధనుడు చెప్పాడు, గురూజీ! ఎక్కడ చూచినా చెడ్డయే కనుపించుచున్నది. ఏ మాత్రము శాంతి అన్నది కనుపించటం లేదు. సంతోషమన్నది కనుపించుటం లేదు'. అని చెప్పాడు. సరే వెళ్లమన్నాడు. తనలో తాను నవ్వుకున్నాడు ద్రోణాచార్యుడు. ఇది కేవలము వ్యక్తుల యొక్క భావములే గాని రాజ్యము యొక్క మంచి చెడ్డలు కాదు. ధర్మజుని భావము నివృత్తి. దుర్యోధనుని భావము ప్రవృత్తి. భగవత్ సృష్టియందు అన్నీ మంచివే.

చిత్రంబులు త్రైలోక్య ప
విత్రంబులు భవలతాల విత్రంబులు స
న్మిత్రంబులు ముని జన వన
చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్.

ఈ జగత్తంతయు విచిత్రమైనటువంటిది. ఇందులో సర్వము పవిత్రమైనది. మానవుని యొక్క స్వభావమును పురస్కరించుకొని మంచి చెడ్డలుగా గోచరిస్తున్నాయి. ఇది స్వభావము అని చెప్పకూడదు. స్వ అనగా ఆత్మ. ఆత్మ భావమే స్వభావము. అది ఎప్పుడూ కూడను పవిత్రమైనదే. ప్రకృతి విచారములో అపవిత్రములు. మలినములు. దుష్కృతే జగత్తు యొక్క స్వరూపము. కనుక యిది స్వభావమునకు ఏమాత్రము సంబంధించినది కాదు. గాలి చల్లగా వుంటుంది. నీరు చల్లగా వుంటుంది. అగ్ని వేడిగా వుంటుంది. సూర్యుడు ప్రకాశంగా

వుంటాడు. ఇవన్నీ స్వరూప స్వభావములు.. అదే రీతిగా ఆత్మస్వభావము సత్ చిత్ ఆనందము. ఏ మాత్రము ఉండలో క్లేశము లేదు. జగత్తునందు మనము చూస్తున్న యీ చెడ్డలు, దుర్మార్గములు, అన్యాయములు, అక్రమములు, అనాచారములు, అసత్యములు యివన్నీ కూడను ప్రకృతి యొక్క చర్యలు. ఈ ప్రపంచమంతయు ద్వైతత్వముతో కూడి వున్నది. స్వభావమైన ఆత్మ తత్వము ఏకత్వముగా వున్నది. 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి'. ఉన్నది ఒక్కటే అయినప్పటికీ మనిషి భావములను పురస్కరించుకొని అనేకంగా గోచరిస్తూ వుంది. ఇవి మనుష్యుని మనో వికారములు. ఇది ఆత్మ యొక్క స్వరూప స్వభావములు కావు. మంచిని ఎవరు ఎందుకు మంచిగా వున్నదని ప్రశ్నించరు. చెడ్డ వున్నప్పుడు ఎందుకు చెడ్డగా వుందని ప్రశ్నిస్తారు. నీవు బజారు పోతుంటే ఎవరైనా వ్యక్తి ఏడుస్తుంటే ఆ వ్యక్తి ఎందుకు ఏడుస్తున్నాడని ప్రశ్నిస్తారు. అనగా దుఃఖము మానవుని స్వభావము కాదు. కనుక విచిత్రంగా ప్రశ్నిస్తున్నారు. అదే బజారునందు ఆనందముగా ఉల్లాసంగా వుంటున్నప్పుడు ఎందుకయ్యా ఆనందముగా వున్నావని ప్రశ్నించరు. ఆనందము అతని స్వభావము. అదే ఆత్మ యొక్క తత్వము. 'నిత్యం నిరంజనం సనాతనం నిత్య శుద్ధ బుద్ధ ముక్త నిర్మల స్వరూపిణం' ఇట్టి నిత్యమైన ఆత్మ తత్వాన్ని దేహముగా భావిస్తున్నాము. దేహాత్మ భావము కలిగిన వానికి యివన్నీ వికృతిగా గోచరిస్తాయి. ఆత్మాభిమానము కలిగిన వానికి అన్నీ ఆనందమయమే.

(2) ఈ నాడు సుఖదుఃఖములకు మూలకారణము మానవుని ప్రవృత్తులే. కనుకనే 'మన యేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః'. బంధమునకు, మోక్షమునకు మనస్సే కారణము. మనస్సు ఎక్కడ వుందో అక్కడ చంచలత్వము వుంటున్నది. ఎక్కడ చంచలత్వమో అక్కడ అశాంతి వుంటుంది. అశాంతిగా వుండిన వానికి సుఖము వుండదు. ప్రపంచములో ఎక్కడ చూచినా మనస్సు వ్యాపించి వుంటున్నది. వేదము మనో మూల మిదం జగత్ అనింది. జగత్తంతయు మనస్సు యొక్క స్వరూపమే. ఈ మనస్సు ప్రకృతి వైపు మరల్చినప్పుడు మరింత అధోగతి పాలౌతుంది. మనస్సు కేవలము సంకల్ప వికల్పకాత్మకమైనది మాత్రమే. సంకల్ప వికల్పకాత్మకమైన మనస్సు సర్వత్రా వ్యాపించి వుండటం చేత మానవుడు అనేకవిధములుగా అశాంతికి గురౌతున్నాడు. మనస్సును మనము యేమాత్రము అనుసరించరాదు. మనస్సుకంటె అధికమైనది బుద్ధి. ఈ బుద్ధి నిత్యానిత్య విషయ పరిశీలన చేస్తుంది. విచారణ శక్తికి అవకాశమునిచ్చి నిర్ణయము చేసిన తరువాత ముందు కార్యమును చేయాలి. కానీ యీనాటి మానవుడు అంతటి కాలాన్ని అందించటం లేదు. మనస్సు తలంచిన క్షణమే, మనస్సు ఊహించిన క్షణమే కార్యములో ప్రవేశిస్తున్నాడు.

మనసు నాధారముగ గాను మానవుండు
పశువు కంటెను హీనమై పతన మగును
బుద్ధి నాధారముగ గొను బుధ జనుండు
పశుపతిగ మారునని పల్కె పక్షిసాయి.

పశువుకు, పశుపతికి ఎంత వ్యత్యాస మున్నది. బుద్ధిని అనుసరించిన వానికి మనస్సును అనుసరించిన వానికి యిదే తేడా

ఈనాడు ప్రపంచములో అనేకమంది మనస్సునే అనుసరిస్తున్నారు. అందువలన మానవుడు అశాంతికి గురౌతున్నాడు.

(3) మనది భావమేగాని స్వభావము కాదు. ఆత్మనే స్వభావము. స్వ అనగా సాలోక్య సారూప్య సాన్నిధ్య సాయుజ్యములు. ఇది బ్రహ్మ స్వభావము. ఈ స్వభావమనేది ఆత్మ భావముగా తలంచుకున్నప్పుడు మనకు ఏమాత్రము చెడ్డ చర్యలు కనుపించవు. మన కన్నులకు ఎలాంటి రంగు అద్దాలు వేసుకుంటే అలాంటి రంగులోనే కనుపిస్తుంది జగత్తు. ఆధరించిన అద్దములు మనం తీసివేసినప్పుడు అన్నీ భిన్నంగా కనుపిస్తాయి. మోహమనే గ్లాసులోనూ ప్రపంచాన్ని చూస్తున్నావు. నీలో చెడ్డ వుంటే ప్రపంచమంతా చెడ్డగానే కనుపిస్తుంది. మోహాన్ని తీసేస్తే nature nature గానే కనుపిస్తుంది. ఇదంతయు ఏకత్వమైన దివ్యత్వము. అనేకత్వములోని ఏకత్వమును గుర్తించటమే బుద్ధి యొక్క సహజము. ఏకత్వమును అనేకత్వముగా భావించుకోటమే మనస్సు యొక్క ప్రభావము. మానవుడు మనస్సును ఆధారముగా చేసుకొని మనస్సు చెప్పిన విధంగా ప్రవర్తించినప్పుడే అనేక అశాంతులు కలుగుతున్నాయి. మానవుని జీవితములోపల అన్నీ పరిమితముగానే వుంటున్నాయి. మన దేహమే పరిమితమైనది. మన blood pressure పరిమితముగా వుంటున్నది. మన పల్సరేటు పరిమితముగా వుంటున్నాది. టెంపరేచరు పరిమితంగా వుంటున్నది. మన దృష్టి అంతా పరిమితముగా వుంటున్నది. వినికిడి పరిమితముగా వుంటున్నది. శబ్దస్పర్శ రూప రసగంధాదులన్నీ పరిమితముగానే వుంటున్నాయి. ఈ పరిమితములో వుండిన దానిని అపరిమితములో ప్రవేశపెట్టినప్పుడే అశాంతికి గురౌతున్నాము. అదే భవరోగము. మన టెంపరేచరు 98.4°F ఇది నార్మల్. 99°F వస్తే జ్వరం ప్రారంభమైంది. Blood pressure 120/80 perfect normal. 90 పోయిందా గుండె జబ్బు ప్రారంభమైంది. మన కన్ను ఎంత వెలుగో అంత వరకు మాత్రమే చూడగలదు. ఎక్కువ వెలుగు చూస్తే రెటినా కాలిపోతుంది. చెవి కూడా ఎక్కువ శబ్దము వినలేదు. అధికమైన శబ్దము విన్నప్పుడు eardrum పగిలిపోతుంది. మన దేహమే ఒక లిమిటెడ్ కంపెనీ. ఈ లిమిటెడ్ కంపెనీ లోపల ఎంతవరకు పరిమితిని అనుసరించాలో అంతవరకే అనుసరించాలి. దీనినే వేదాంతము 'నశ్రేయో నియమం వినా' నియమము లేక శ్రేయస్సు వుండదు. నియమము పాటించిన వానికి సర్వము శ్రేయస్సే. ఈ నియమమే discipline. ఈ discipline మనం follow చేసినప్పుడే మనము నిజమైన శరీరమును ధరించినవారమవుతాము.

అనేక పర్యాయములు చెప్పాను. దకారత్రయములని. Discipline, Devotion, Duty. మీకు devotion వుందిగాని discipline లేదు. discipline వుందిగాని duty సరిగా చేయటం లేదు. ఒక గవర్నరు వుంటాడు. ఈ గవర్నరుకు ఇటువైపు అటువైపు ఇద్దరు బాడీగార్డులుంటారు. ఆత్మ అనే గవర్నరుకు ఒకవైపున duty మరొకవైపున discipline ఈ రెండూ బాడీగార్డుల వలె వుంటుండాలి. అప్పుడే మన duty పవిత్రమైనదిగా వుంటుంది. ఈ మూడింటి ఏకత్వమును మనం గుర్తించటానికి ప్రయత్నించాలి. devotion వుంటే discipline లేదు. discipline వుంటే devotion లేదు. రెండూ వుంటే duty సరిగా చేయటం

...రు. ఈ మూడింటి యొక్క ఏకత్వమే నిజమైన ఆత్మ తత్వము.

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుధం

త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం.

...న్నింటికిని ఆ భావసమైక్యత వుండాలి. బిల్వదళము చూసి వుంటారు. మూడు ఆకులుంటాయి. ఈ మూడు వేరువేరు గా వుండినప్పటికి మూడు కలసివుంటాయి ఒక భాగములో. అదే విధముగా త్రిగుణములు ఆత్మకు సంబంధమై వుంటున్నవి. మానవుడు త్రిగుణాత్మక స్వరూపుడు. కాలత్రయ స్వరూపుడు. త్రినేత్రుడు. త్రి భావ స్వరూపుడు ...టి యీ త్రి భావములు. మంచి, చెడ్డ, మిశ్రమము. ఈ మంచి చెడ్డల మిశ్రమముతో జీవిస్తున్నాము. ఈ యుగమంతా సంధియుగముగా వుంటున్నది. సంధి అనగా ఏమిటి? రెండు కాలముల యొక్క చేరికయే సంధి. ...త్రి పగలు చేరిన సాయంకాలమును సంధి అంటారు. ఉదయము, మధ్యాహ్నము చేరినది మధ్యాహ్నసంధి అంటా...రు. ఈ సంధి యుగములో మానవుడు వుంటున్నాడు. ఈ సంధియందు మనము సరైన నిశ్చయము కలిగివుండాలి. ...టి విద్యార్థులు చాలా అభివృద్ధి కావలసినవారు. భావి భారతోద్ధారకులైన విద్యార్థులు యీనాటినుండియే క్రమశిక్షణ ...ను సరైన రీతిలో పోషించుకోవాలి.

అలాంటి విద్యార్థులందు క్రమశిక్షణ లోపిస్తే జీవితమంతా కొంత అశాంతికి గురికావలసివ...స్తుంది. ఆధ్యాత్మిక విషయమునందుగాని, నైతిక విషయమునందుగాని, భౌతిక విషయమునందుగాని, వైజ్ఞానిక రంగ...మునందుగాని అన్నిరంగములందు discipline అత్యవసరము. discipline is way of life. ఈ discipline కేవలం ఒక స్కూలులో కళాశాలలో వున్నంత వరకు మాత్రమే కాదు. discipline మన ప్రాణం వంటిది. మన నీడ ...లె వెంట రావాలి. వారు విద్యను పూర్తిగా పొందుకొని స్వగ్రామముకు వెళ్ళినప్పుడు కూడను యిక్కడ మీరు అనుసరిం...చిన discipline అక్కడ కూడను అనుసరించాలి. పిల్లలు చాలా మంచివారు. కాని అప్పుడప్పుడు కొన్ని వికార...మైన భావాలు వీరిలో విజృంభిస్తాయి. అప్పుడు నిత్యానిత్య విషయ పరిశీలనను సరిగా వుపయోగించాలి. self discrimination గా రూపొందుతున్నది. దీనిని discrimination అని చెప్పకూడదు. cheating అని ...చెప్పాలి. ఎందుకంటె తనకు తెలిసి కూడను అనుసరించకుండా పోవటం cheating అవుతుందిగాని ...పొరపాటుగా కాదు. బుద్ధి పూర్వకంగా చేసే పొరపాటు. విద్యార్థులు ఆ విధంగా ప్రవర్తించకూడదు. విద్యార్థులు యీనాడు ...ఎలాంటి ప్రవర్తనలో వుంటారో భవిష్యత్తులో అలాగే వుంటుంది. విద్యార్థుల యొక్క దృష్టిని అదుపులో పెట్టుకోవాలి. దృష్టిలోపల అమిత శక్తి కలిగి వుంటున్నది. ఒక్క సెకండులో ఎన్ని రూపములో చూస్తున్నది. ఈ రూపములు చూడటం చేతనే మనలో వున్న దివ్యశక్తి చాలా వ్యర్థమైపోతున్నది. అదే విధముగా మాటలందు అధిక శక్తి వుంటున్నది. మనము అనవసరంగా అధికంగా మాట్లాడుతున్నాము. అందువలన అందులో కూడను అమితమైన శక్తిని కోల్పోతున్నాము. energy అనేది చూపులోపల, మాటలోపల, వినికిడిలోపల, తలంపుల లోపల, చర్యల

లోపల మనము ఎంతో waste చేస్తున్నాము. మను అనేక పర్యాయములు చెప్పాను.

see no evil see what is good

hear no evil hear what is good

talk no evil talk what is good.

think no evil think what is good.

do no evil do what is good.

This is the way to God.

పరుగెత్తి పరుగెత్తి పడటం కాదు భగవంతుని సన్నిధికి పోవటం. ఈ పంచేంద్రియములు సరైన అదుపులో పెట్టుకోటం నిజమైన రాజ మార్గము.

(5) మనలో వుండిన దివ్యశక్తిని మనం బుద్ధిపూర్వకంగా మనం పాడు చేసుకుంటున్నాం. ఒక చిన్న ఉదాహరణ చూడండి. ఒక blind man వుంటాడు. అతని దృష్టి యే మాత్రము ప్రసరించదు. వాని తెలివితేటలు అతి సూక్ష్మంగా వుంటాయి. మనకు ఎందుకు ఆ శక్తి లేకుండా పోవటం. మరొక దృష్టిని అమితంగా మనము ప్రసరింప చేస్తున్నాము. తద్వారా మనలో వుండిన దివ్యశక్తి మనం కోల్పోతున్నాము. శక్తిని కోల్పోయినందు చేత మనం బలహీనులైపోతున్నాము. ఈ దౌర్భాగ్యమునకు మనం గురికావటం వలనే జీవితమంతా దుఃఖముల పాలౌతున్నాము. కనుక మనం దృష్టిని, వాక్కును, శ్రవణమును సరియైన అదుపులో పెట్టుకోవాలి. ఎవరైనా చెడ్డ విషయములు మాట్లాడుతున్నారా నీవు ఆ స్థానం నుంచి వెళ్లిపో. వినకూడదు. ఏదైనా చెడ్డది మన కంటి ముందు వచ్చిందా దాన్ని చూడకు. కన్ను స్వభావము అటువంటిది. ఎదుట పదార్థమును తనలో ప్రతిబింబింప చేస్తుంది. ఎదట లేని వస్తువును తను ప్రతిబింబింప చేసుకోదు. మన దృష్టి దానిపైన పడినప్పుడే అది ప్రతిబింబిస్తుంది. మన దృష్టి దానిపైన లేనప్పుడు అది యే మాత్రము ప్రతిబింబించదు. reflection, reaction, resound ఈ మూడింటి ద్వారా మానవత్వము చాలా బలహీనమైపోతున్నది. మానవత్వంలో వుండిన దివ్యత్వాన్ని అమితంగా కోల్పోతున్నాము. చెడ్డను చూడవద్దు. చెడ్డను వినవద్దు. చెడ్డను చెప్పవద్దు. ఇతరుల హృదయాన్ని బాధించే పదములు వుపయోగపెట్టవద్దు. help ever, hurt never అని చెప్పటంలో అంతరార్థమిదియే. వ్యాసులవారు

అష్టాదశ పురాణేషు వ్యాసస్య వచన ద్వయం

పరోపకార పుణ్యాయ పాపాయ పరపీడనం.

పాపం అంటే ఏమిటి? పరులను పీడించేది పాపం. పుణ్యమంటే ఏమిటి? పరులను ఆనందపరచటమే. పుణ్యం. పుణ్యం చేయటానికి అవకాశము లేకపోతే పాపం మాత్రం చేయవద్దు. అదే పెద్ద పుణ్యం.

ఆ విధమైన పవిత్రమైన భావాలు విద్యార్థుల హృదయము లోపల నాటుకున్నప్పుడే భవిష్యత్తులో ఎంతైనా కూడను ఇతరులకు ఆనందము నందించి మీరు కూడను ఆనందము ననుభవించ గలరు. మనము బాహ్యమైన దృశ్యాన్ని అమితంగా చూస్తున్నాము. దానినే సత్యముగా భావిస్తున్నాము. కానీ దీనికి మూలాధారము ఒకటి వుంటున్నది.

గోడలు, doors, windows అంతా మనకు కనుపిస్తున్నాయి. దీనినే మనము చూస్తున్నముగానీ ఇవి ఆధారమైన పునాదులపైన వుంటున్నాయి. చెట్టు మంచి పచ్చగా కళకళలాడుతూ వుంటుంది. ఫలపుష్పాలతో నిండి వుంటుంది. కాని దానికి ఆధారము roots. roots బాగా వుండినప్పుడే fruits అందుకోటానికి వీలవుతుంది. పిల్లల దేహము big Tree. relationship branches. ఆత్మవిశ్వాసమే roots. మన Thoughts flowers. good words fruits. fruit Juice character. పైన fruit క్రింద root లేకఇది fire wood కాని చెట్టుకాదు. కాబట్టి క్రింద root అనే confidence, character అనే Juice వుండినప్పుడే మానవుడుగా రూపొందుతాడు. కాన ఆత్మవిశ్వాసం అత్యవసరం. ఈనాడు జగత్తు లోపల యిన్నివిధములైన చంచలత్వానికి, అశాంతికి ఆత్మవిశ్వాసము లేకపోవటమే కారణము. మనకు ఆనందము కావాలని ఆశిస్తున్నాము. happiness is union with God. ఇంక happy ఎక్కడ వస్తుందంటే ఇష్టము వచ్చిన పని చేస్తే రాదు. ఏ పని చేసినాగాని అది ఆనందముతో యిష్టముతో చెయ్యాలి. మాటలు కూడా మంచిగా చెప్పాలి. అదే మనం నేర్చుకోవాలి. ఈ మానవత్వం ఎందుకోసం వచ్చింది? 'పరోపకారార్థమిదం శరీరం' 'శరీరమాద్యం ఖలు ధర్మ సాధకం. కర్మలాచరించటానికి వచ్చిందనుకుంటున్నాం. ఎట్టి కర్మలాచరించటానికి. ధర్మ సంబంధమైన కర్మలాచరించటానికి. దేహము వచ్చిందని ఏ కర్మలంటే ఆ కర్మలు చేయకూడదు. మానవత్వమునకు ఎంతవరకు దివ్యత్వమును అందించాలో అంతవరకు దానిని వుపయోగించుకోవాలి. పెడమార్గము పట్టిన చెనా ప్రమాదము సంభవిస్తుంది. ఒక కత్తి వుంది. ఎందుకోసం కత్తి. ఏదో పండ్లు కోయుటకో కూరగాయలు తరుగుటకో వాడాలి. ఆ కత్తితో మరొకరిని పొడిస్తే అది అపకారం కాదా? కత్తి దోషము కాదు. కత్తిని పట్టుకున్న వాని దోషము. మనస్సనేది ఒక కత్తి. పరోపకార సంబంధమైన పనులలో ఉపయోగించుకోవాలి. అట్లు కాకుండా నీ మనస్సును సరిగ్గా పోతే ప్రమాదము సంభవిస్తుంది. విద్య, ధనము పరిశుద్ధమైనవి. దోషము యేమాత్రము లేదు. పరిశుద్ధమైన జలము వంటివి. ఈ pure water ను red పాత్రలో పోస్తే red colour గానే కనుపిస్తుంది. green పాత్రలో పోస్తే green colour గానే కనుపిస్తుంది. మన దేహము bottle. చెడ్డ భావములతో నింపుకుంటే చెడ్డగా రూపొందుతుంది. ఇందులో దోషము లేదు. bottle యొక్క వికారము పొందుతుంది. అనేక పర్యాయములు చెప్పాను. తలుపు వుంది. తలుపుకి ఒక Lock వేశాము. ఈ Lock కి Key left side turn చేస్తే open అవుతుంది. right side turn చేస్తే lock అవుతుంది. turn చేయటం

లో ప్రయాసముంది. Lock, key ఒకటే గాని turning different. మన హృదయం ఒక Lock; mind key. God side turn చేస్తే detachment. world side turn చేస్తే attachment. మన కోరికలు Less luggage more comfort. మన జీవితమంతా దీర్ఘప్రయాణము. దానిలోపల ఎంతవరకు లగేజి తగ్గించుకుంటే అంతవరకు సునాయాస ప్రయాణము. కాని యీనాడు మనం తగ్గించుకోటం లేదు. దినదినమునకు పెరిగిపోతున్నది లగేజి. కనుక ప్రయాణంలో అశాంతి ననుభవిస్తున్నాము. కనుక జీవితప్రయాణములోపల ఎంతవరకు ఎప్పుడు ఎక్కడ ఎవరిచేత యేవిధంగా మనము ప్రవర్తించాలి దానిని మనం అనుసరించటానికి ప్రయత్నించాలి. ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో ఏమి మాట్లాడాలి దానిని మనం గుర్తించినప్పుడు అవ్వి సక్రమమైన రీతిగా వుంటాయి. ఇవి విచారించకుండా మాటలు ప్రారంభిస్తాము. ఇది చాలా ప్రమాదానికి గురౌతుంది. ఇలాంటి వారికి చెప్పికూడను ప్రయోజనం లేదు.

అంధునకు చూచుకొన అద్దమేల?

చెవిటి వానికి సంగీత శ్రవణమేల?

వానికి music తెలియదు. ఆచరించదలచిన వానికే మనము ఆదేశము నందించాలి. ఆచరించని వానికి కాలము వ్యర్థము. మీరందరు చక్కని మంచి విద్యార్థులే. భక్తిప్రపత్తులతో చక్కగా ప్రకాశించేవారే. discipline మీరు ఆచరించాలి. నాభావము మీకు మీభావము నాకు తెలుసు. బయటవారు యింకొక రీతిగా అర్థము చేసుకుంటారు. స్వామి నిమిత్తమై మీరంతా ఆరాటపడుతున్నారని ఏకొద్దిమందికో తెలుసు. తెలిసికూడను యీ వాళ్ళ level వేరు కనుక దీనిని విరుద్ధముగా భావించుకుంటారు. వారూ యీ level లో వుంటే ఆ భావానికి అవకాశం యిచ్చేవారు కాదు. కనుక కాలము ప్రదేశము, దానికి తగిన ప్రవర్తన మూడింటి సన్నిహిత సంబంధ బాంధవ్యము గుర్తించాలి.

వాలి. అతను కోతి జాతి. మృగజాతి. కాని రాముడు మానవస్వరూపుడు. సుగ్రీవుడు కోతిజాతి. వాలిసుగ్రీవులు అన్నదమ్ములు. ఐతే మానవునికి మానవుడే నిజమైన మిత్రుడౌతారు. monkeyకి monkeyనే మిత్రుడౌతాడు. మానవత్వము, కోతితత్వము ఏకము కావటానికి వీలులేదు. వానరుడు మానవుడు యిరువురు ఏకమై పోయారు. వా నర. వ తీసివేస్తే నర అయిపోతుంది. వా అనగా వాలము. వాలము తీసివేస్తే నరుడే. వాలము వుండినంతవరకు నరుడు. ఈ యిద్దరికీ పవిత్రమైన సంబంధము కుదిరింది. రాముడు తన సోదరుని వల్ల రాజ్యమును వదలి అడవిలో ప్రవేశించాడు. పితృవాక్యపరిపాలన చేయటానికి అరణ్యమునకు వచ్చాడు. రెండవ కారణము. మూడవది భార్యావియోగము చేత రాముడు అరణ్యములో సంచరిస్తున్నాడు. ఈ మూడు కారణములు సుగ్రీవునకు వున్నాయి. వాలివల్ల సుగ్రీవుడు వేరయ్యాడు. తండ్రి ఆజ్ఞచేత తారను వివాహమాడారు. ఆ తారా వియోగము చేత దుఃఖమును అనుభవిస్తున్నాడు. ఈ మూడు కారణముల చేత నరునికి వానరునికి

friendship యేర్పడి పోయింది. అనగా ఏమిటి? అయ్యో పాపం! ఈ సుగ్రీవుడు భార్యావియోగముతో అరణ్యవాసం చేస్తున్నాడు. కాబట్టి నాకున్న బాధే అతనికి వుంటుంది అని compare చేసుకున్నాడు. అలాంటి స్థితికి చెందినవారికే friendship యేర్పడుతుంది. నేను స్వామి సమీపములో పోవాలని సమీపములో కూర్చోవాలని ఆరాటం అధికంగా వుంటుంది. నీ వయస్సు వారు కారు ఆ పెద్దలు. కనుక వారి భావాలను, నీ భావాలకు సరియైన సంబంధము కుదరటం లేదు. మీరు చేసేది మంచిదే. కానీ అది సక్రమమైన రీతిగా చేయండి. నీవు నొప్పి పడకుండా యితరులను నొప్పించకుండా నీ యొక్క ఆశయము నీవు నెరవేర్చుకో. ఏపని చేసినా యితరులకు యిందువల్ల యేమైనా ప్రమాదమా? బాధ కలుగుతుందా? అని విచారించి ముందుకు వెళ్లు. విచారణ చేసిన తరువాత స్వార్థము, స్వప్రయోజనము దూరము పెట్టు. స్వార్థం కూడా వుండవలసిందే గానీ ఒక హద్దు వుండాలి. స్వార్థము పరార్థముతో కూడినప్పుడది యదార్థమైన మానవత్వము. కానీ యీనాడు పెద్దవారు మొదలు చిన్నవారి వరకు ముందు వెనుక ఆలోచన చేయటం లేదు. స్వార్థము అమితంగా పెరిగిపోవటం చేత అశాంతిని పొందుతున్నారు. మానవత్వమునే కోల్పోతున్నారు. స్వార్థాన్ని తగ్గించుకోండి. నావలె యింకొక వ్యక్తి ఎదుటవున్నాడనేది దృష్టిలో పెట్టుకోండి. మీరంతా సమాజములో వున్నారు. సమాజము లేకపోతే నీ వ్యక్తిత్వము వ్యర్థమైపోతుంది. కాబట్టి సమాజమునకు సరియైన ఆదర్శము నందించాలి. విద్యార్థులు బుద్ధిమంతులే గానీ మంచి నడత లేదు. అది మాత్రం చూసుకోవాలి. discipline manners, behaviour ఈ మూడూ చాలా ప్రధానమైనవి. The proper study of mankind is man. Thoughts, words, actions లకు సరియైన సంబంధము వుండాలి. దీనినే త్రికరణ శుద్ధి అన్నారు. త్రికరణ శుద్ధి కలిగిన వానికి ఎక్కడైనా సరే దైవము తన వెంట, జంట, కంటనే వుంటాడు. ప్రేమ మంచిదే గాని ప్రేమికుడు కావాలి. ప్రేమయే కావాలి. ప్రేమికుడైతే ఒకరినే ప్రేమిస్తావు. నీవే ప్రేమ అయిపోతే జగత్తునంతా ప్రేమిస్తావు. అదే నిజంగా మనం గుర్తించాలి. తాను ప్రేమగా ఎప్పుడున్నాడో యితరులను బాధించుటకు పూనుకోడు. కనుక విద్యార్థులు లోపలికి ప్రవేశించే సమయములో ఆదర్శముగా తమ నడతలను గమనించుకోవాలి. మన నడతపైనే అన్నీ ఆధారపడి వున్నాయి. దీనినే నీతి అని చెప్తూ వచ్చారు. మంచి నడతనే నీతి అన్నారు. ఆ నీతి కోసం మానవత్వం వచ్చింది. నీతి లేక జాతి చెడిపోతుంది.

జాతి గౌరవంబు నీతిపై నిలచును
నీతి లేక యున్న జాతి చెడును
నీతి కల్గు జాతి నిజమైన జాతిరా
వినుము భారతీయ వీరసుతుడ

కనుక ఆ నీతిని మీరు దృష్టిలో పెట్టుకోండి. ఆ నీతి నిజాయితీలు అన్యోన్యాశ్రయములు. నీతి వుంటే ఎంతైనా మనం సాధించవచ్చు. విద్యార్థులు నీతిపరులు కావాలి. మనస్సు మార్చుకోవాలి. మనం హరి హరి అని చెప్తూ వుంటాం

...నో పరిస్థితి తగినట్టుగా మనం వర్తించటానికి ప్రయత్నించాలి. ఈ సత్యాన్ని గుర్తించటానికి ప్రయత్నించాలి బంగారూ!

మీలో మీరు ఒకరికొకరు కష్టములు కలిగించుకుంటున్నారు. లోపలను వచ్చేసమయంలో ఒకరినొకరు తోసుకోటంలో కొంతవరకు ప్రధాన అవకాశము యిస్తున్నారు. కామము, క్రోధము, ద్వేషము యీ మూడు నరక ద్వారములు. నరక ద్వారములు చాలా వెడల్పుగా వుంటాయి. కానీ స్వర్గ ద్వారములు చిన్నవిగా వుంటాయి. స్వర్గద్వారములు చిన్నవిగా వుండటానికి కారణము ఏమిటి? నరక ద్వారము యింత విశాలముగా వుండటానికి కారణం ఏమిటి? నరకమునకు పోయేవారు ఎక్కువ మంది కాబట్టి door పెద్దదిగా పెట్టారు. స్వర్గానికి పోయే వారు తక్కువ మంది కనుక చిన్న దారిలో వెడుతూ వుంటారు. మన భావమును బట్టి వుంటుంది. కనుక భావశుద్ధే జ్ఞాన శుద్ధి. భావశుద్ధిని అభివృద్ధి గావించుకోండి. మీలో భావాలు మంచివే వున్నాయి. ఆ భావాలు ఎట్లా వినియోగించాలి అనే విధానం మీకు తెలియటం లేదు. సక్రమమైన మార్గంలో వినియోగించుకుంటే సార్థకమైన ఆదర్శము నందిస్తారు.

1990 సెప్టెంబరు 16వ తేదీ ఆదివారం త్రయాబృందావనంలో భగవాన్ బాబావారి దివ్యోపన్యాసం